**మార్చ్ 05, 2018**

**ఆక్సిస్ బ్యాంకు లిమిటెడ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు జరిమానా విధించింది**

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా జారీచేయబడిన 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ' (IRAC) నిబంధనల మార్గదర్శకాలను/ఆదేశాలను ఉల్లంఘించినందుకు, భారతీయ రిజర్వు బ్యాంకు, ఆక్సిస్ బ్యాంకు లిమిటెడ్ పై ఫిబ్రవరి 27, 2018 న రూ.30 మిలియన్ జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 47A(1)(c) తో కలిపి, సెక్షన్ 46(4)(1) లోని అధికారాలను వినియోగించుకొని, పైన ఉదహరించిన మార్గదర్శకాలను/ఆదేశాలను ఉల్లంఘించినందుకు, విధించడం జరిగింది.

ఈ చర్య, తప్పనిసరిగా పాటించవలసిన మార్గదర్శకాలను / ఆదేశాలను బ్యాంకు ఉల్లంఘించినందుకు మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉండదు.

**నేపథ్యం**

మార్చ్ 31, 2016, ఆర్థిక సంవత్సరానికి జరిగిన బ్యాంకు యొక్క చట్టబద్ధమైన తనిఖీలో నిరర్థక ఆస్తుల (NPAs) గుర్తింపు పై ఆర్.బి.ఐ నిర్దేశించిన ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో ఉల్లంఘున జరిగినట్లు వెల్లడైంది. తనిఖీ నివేదిక/దస్తావేజుల ఆధారంగా, ఆర్.బి.ఐ ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో విఫలమైనదన్న ఆరోపణల పై, జరిమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నవంబర్ 16, 2017 న నోటీసు జారీ చేయడం జరిగింది.

బ్యాంకు ఇచ్చిన లిఖిత సమాధానం, వ్యక్తిగత విచారణలో మౌఖిక నివేదనలను పరిగణించిన అనంతరం, ఆర్.బి.ఐ ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో బ్యాంకు విఫలమైనదన్న ఆరోపణలు వాస్తవమని నమ్ముతూ, జరిమానా విధించాలని నిర్ధారణకు రావడం జరిగింది.

**జోస్ జె. కట్టూర్**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2354**